E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు  జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387

PUBLISHED: TELANGANA  సంపుటి : 01  సంచిక : 122  గురువారం, ఏప్రిల్ 09, 2026  ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్  పేజీలు: 08  వెల :05/-

## 40 రోజుల యుద్ధంతో ఏం సాధించారు

**- కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా**



**శ్రీనగర్,ఏప్రిల్ 8 :** ఇరాన్‌పై 40 రోజుల యుద్ధంతో అమెరికా ఏమి సాధించిందని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు. హార్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు సిద్ధంగా ఉండాలనే షరతుపై మధ్యప్రాచ్యంలో రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే. కాల్పుల విరమణలో భాగంగా వ్యూహాత్మక హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచారన్న మీడియా నివేదికలపై బుధవారం ఆయన స్పందించారు. యుద్ధ ప్రారంభం కావడానికి ముందే ఆ మార్గం 'తెరిచి వుండటంతో పాటు స్వేచ్ఛగా అందుబాటులో' ఉందని అన్నారు. ఈ 39 రోజుల యుద్ధం అమెరికా ఏమి సాధించిందని ఎక్స్‌లో పేర్కొన్నారు. 'అన్యాయమైన యుద్ధం' అని హ్యాష్ టాగ్ పోస్ట్ చేశారు.

# ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....

**ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి...**

**అవసరమైన సహకారం మేం అందిస్తాం...**

**సిఎస్ఆర్ నిధులపై కంపెనీల ప్రతినిధులతో రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :**సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించు కుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని మిగతా2లో...




## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**ఖరీఫ్ సీజన్ కోసం నూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ**

**రూ.41,533.81 కోట్లు కేటాయింపు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 8 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం నూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బ్జడెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ మిగతా2లో...

## రెండు వారాల పాటు కాల్పుల విరమణ: డోనాల్డ్ ట్రంప్



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌పై అర్ధరాత్రి జరగాల్సిన దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోషల్‌మీడియా వేదికగా ప్రకటించారు. రెండు వారాల పాటు కాల్పుల విరమణ అమల్లో ఉంటుందని తెలిపారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైన్యాధ్యక్షుడు ఆసిమ్ మునీర్‌తో చర్చల అనంతరం ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌పై ఈ రాత్రి జరగాల్సిన దాడులను నిలిపివేయాలని వారు చేసిన ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా చెప్పారు. హోర్ముజ్ జలసంధిని తక్షణమే తెరవాలన్న షరతుకు లోబడి రెండు వారాల గడువు ఇచ్చేందుకు, కాల్పుల విరమణకు అంగీకరించానని ట్రంప్ తెలిపారు. ఇరాన్ నుంచి 10 సూత్రాలతో ఒక ప్రతిపాదన అందిందని.. దానిపై సానుకూలంగా చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఉన్న వివాదాస్పద అంశాల్లో చాలా వాటిపై రెండు దేశాల మధ్య అంగీకారం కుదిరిందని తెలిపారు. ఈ రెండు వారాల వ్యవధిలో తుది ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## సిఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ


**- సిఎంతో భేటీ అయిన**

**టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్**

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనా హైకమిషనర్ క్వాసి ఒబిరి-డాన్సో మర్యాదపూర్వకంగా కలిసిన రిపబ్లిక్ ఆఫ్ మిగతా2లో...

## యధాతథంగా కీలక వడ్డీరేట్లు

**- ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా**



**ముంబై,ఏప్రిల్ 8 :**కీలక వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా రెండోసారి కూడా యధాతథంగా ఉంచింది. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తాజాగా వెల్లడించారు. ఈసారి కూడా రెపో రెటులో ఎలాంటి మార్పూ లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నామని ప్రకటించారు. దేశ ఆర్థిక వృద్ధిపై ఆశావహ అంచనాలు వెల్లడించిన ఆర్బీఐ గవర్నర్, అంతర్జాతీయ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్బీఐ రెపో రేట్లను ఆర్బీఐ యధాతథంగా ఉంచడం వరుసగా ఇది రెండోసారి. గత ఫిబ్రవరిలో మిగతా2లో...

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

**విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం**

**తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు**




## ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఎటిఎం

**ఢిల్లీకి గులంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం**

**కొత్త పార్టీతో సామాన్యలకు అండగా నిలుస్తాం**

**కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం**

**ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది**

**జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు**

2లో






## మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని...

**వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం**

**నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూములుపై నిందలు**

**హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలా**

**మండిపడ్డ మంత్రి పొంగులేటి**



## కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

**సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా?**

**మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ**

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్స్ పాడయ్యే మిగతా2లో...

## తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

**వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు త్వరలో శంకుస్థాపన**

**వెల్లడించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

మిగతా2లో...

తెలుగుగళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక



# ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....

(మొదటి పేజీ తరువాయి)

అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్య దర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. తీర్పును వాయిదా వేసింది. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం కోరింది.చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

# ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఏటీఎం

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

## మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని...


**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత ఫోకస్

### ప్రధాని మోడీ ఏం ఆలోచిస్తారో ఎవ్వరికీ తెలియదు

### నితిన్ నబీని అధ్యక్షుడిని చేస్తారని ఎవ్వరూ ఊహించలేదు

### మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :**ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు. బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు.

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. ÷రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ ర్గి÷నైర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

# సిఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఘనా హైకమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా హైదరాబాద్ కు వచ్చిన క్వాసి ఒబిరి-డాన్ సిఎంను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఘనా, తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించిన హైకమిషనర్. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని కోరిన హైకమిషనర్. ానుకూలంగా స్పందించిన సీఎం రేవంత ఆయనకు శాలువాతో సన్మానించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారతదేశంలో ఎప్-130ఏ సూపర్ హెర్క్యులస్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేయనున్న లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ. అంతర్జాతీయ అవసరాల కోసం భారతదేశంలోని టిఎఎస్ఎల్ లో ఈ-16 వింగ్స్ ను ఉత్పత్తి చేసేందుకు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నట్లు ఈ సందర్భంగా టిమ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# యధాతథంగా కీలక వడ్డీరేట్లు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన సమీక్షలో కూడా వడ్డీ రేట్లలో ఆర్బీఐ ఎలాంటి మార్పులూ చేయలేదు. కాగా, అంతర్జాతీయ పరిస్థితులపై ఆర్బీఐ గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పలు సవాళ్లు ఎదురవుతున్నాయని, వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.9 శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరల్లో పెరుగుదల ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపించవచ్చని ఆర్బీఐ గవర్నర్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉండొచ్చన్నారు. అలాగే ఏప్రిల్ 3వ తేదీ నాటికి భారత ఫారెక్స్ నిల్వలు 696.1 బిలియన్ డాలర్లు అని పేర్కొన్నారు. మరోవైపు దేశీయ వినియోగం బలంగా ఉందని, పెట్టుబడులు పెరుగుతున్నాయని తెలిపారు.

# తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

(మొదటి పేజీ తరువాయి)

ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించు కోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు. రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. 17న అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోను న్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారం భం కానుందంటూ తీపి కబురు చెప్పారు. సుమారు 430 ఎకరాలుంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఇదే విషయంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉందని.. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి చర్చించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

# కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు. భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్ కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని తెలిపారు. మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు.

# దంచికొడుతున్న ఎండలు

- 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా..
- ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 41.6
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో జనం బయటకు రావాలనే జంకుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. రెండు ఆవర్తన ద్రోణుల ప్రభావంతో వచ్చే వారంపాటు పొడి వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నది. బుధవారం రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది.

## బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 08**
మార్చి 31న మరణించిన 1988 పదవ తరగతి శివునిపల్లి గ్రామానికి చెందిన సహోధ్యాయి చాతరబోయిన సత్యనారాయణ (54) కుటుంబానికి ఆ బ్యాచ్ విద్యార్థులు కలిసి 31100 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. 1988 పదవ తరగతి విద్యార్థులు కలిసి జమ చేసిన 31100 మొత్తాన్ని ఆ బ్యాచ్ కు చెందిన మంగు జయప్రకాశ్,కొండ రవి,గౌరిశెట్టి అనిల్ బుధవారం సాయంత్రం ఆ కుటుంబాన్ని కలిసి సత్యనారాయణ భార్యకు అతని ఇద్దరు కూతుళ్ళకు ఇట్టి మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ మాట్లాడుతూ బాల్యంలో ఒకే స్కూల్లో కలిసి పదో తరగతి వరకు చదువుకున్నామని స్కూల్ రోజుల్లో క్రికెట్ బాగా ఆడేవాడని ఓపెనింగ్ బ్యాటర్ గా బరిలోకి దిగి పిచ్ హిట్టర్ గా తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు కొట్టేవాడని, జట్టు తరపున వికెట్ కీపింగ్ కూడా చేసేవాడని గుర్తు చేసుకున్నారు. తదనంతరం భవన నిర్మాణ కార్మికుడిగా స్కిల్ వర్కర్ అని పేరు తెచ్చుకున్నాడని అన్నారు. సత్యనారాయణకు భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు ఇద్దరు కూతుళ్ల పెళ్లిళు అయ్యాయని అన్నారు.

## వేంసూరులో 108 అంబులెన్స్ సేవలపై సమగ్ర తనిఖీ"



**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్08(తెలుగుగళం)న్యూస్:** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు: మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ సేవలపై సమగ్ర తనిఖీ నిర్వహించారు. హైదరాబాదులోని జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సేవల కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన పరిశీలకులు ఫకీరు దాస్, వెంకటేశ్వర్లు ఈ తనిఖీ చేపట్టారు.

తనిఖీ సందర్భంగా అంబులెన్స్‌లో ఉన్న పరికరాల పనితీరు, మందుల నిల్వలు, గడువు తేదీలు, నిర్వహణ రికార్డులు, సిబ్బంది విధి నిర్వహణను పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించే విధానం, స్పందన సమయం వంటి అంశాలను కూడా సమీక్షించారు.

ఈ సందర్భంగా వేంసూరు 108 అత్యవసర వైద్య సాంకేతిక నిపుణుడు తేనేటి మురళీకృష్ణ, వాహన చోదకుడు కొండ్రు రవి తమ విధుల వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా 108 నిర్వాహకుడు అవులూరి దుర్గాప్రసాద్, మూడు జిల్లాల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న కార్యక్రమ నిర్వాహకుడు షేక్ నజీరుద్దీన్ పాల్గొన్నారు. ప్రజలకు నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పరిశీలకులు తెలిపారు.

## భూపాలపల్లి పోలీస్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

**- సాంకేతికతతో పోలీసింగ్ బలోపేతం--ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**



భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,ఐపీఎస్ బుధవారం ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా జిల్లాలో నేర నియంత్రణ,పర్యవేక్షణ వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారనుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,టెక్నాలజీ వినియోగంతో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలన్నింటిని ఈ కేంద్రం ద్వారా సమగ్రంగా మానిటరింగ్ చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల నేరాలను ముందుగానే గుర్తించి అరికట్టడంలో పోలీసులు మరింత వేగంగా స్పందించగలరని అన్నారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన చర్యలు తీసుకునేందుకు ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తుందని,ప్రజల భద్రతకు ఇది మరింత బలమైన వ్యవస్థగా నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్,వెల్ఫేర్ ఆర్ఐ సంతోష్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

**- ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అంగన్వాడీల కీలక పాత్రపై దృష్టి**





**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఏప్రిల్ 08**
జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ పట్టణంలోని ఎస్ కన్వెన్షన్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి మరియు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు ఆధునిక సాంకేతికతతో కూడిన స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ..అంగన్వాడీ వ్యవస్థ ఆధునికీకరణలో భాగంగా స్మార్ట్ ఫోన్ల పంపిణీ కీలకమని ఎంపీ కడియం కావ్య పేర్కొన్నారు. దీని ద్వారా పేపర్ వర్క్ తగ్గి, సేవలు వేగవంతం అవుతాయని తెలిపారు. మహిళల్లో డిజిటల్ వినియోగాన్ని పెంచే



దిశగా ఇది ఒక కీలక అడుగు అని చెప్పారు. చిన్నారుల పోషణ, ఆరోగ్యం, ప్రాథమిక విద్యలో అంగన్వాడీల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఆటిజం వంటి సమస్యలను ముందుగానే గుర్తించడంలో టీచర్ల పాత్ర కీలకమని చెప్పారు. “గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్” వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..అంగన్వాడీలు ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణానికి పునాది అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రీ స్కూల్ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 349 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, అందులో



108 కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని తెలిపారు. ఈ కేంద్రాలకు నెలరోజుల్లో స్వంత భవనాలు మంజూరు చేసి, ఏడాదిలోపు నిర్మాణం పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. 100% అంగన్వాడీ భవనాల నిర్మాణంతో స్టేషన్ ఘనపూర్‌ను తెలంగాణకు మోడల్‌గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యంపై అవగాహన అత్యవసరం: ఎంపీ డా. కడియం కావ్య




**తెలుగు గళం న్యూస్ హనుమకొండ ఏప్రిల్ 08**
హనుమకొండలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సురక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ మహిళల ఆరోగ్యంపై సమగ్ర అవగాహన కల్పించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. గర్భధారణకు





ముందే మహిళలు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వినియోగించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇటీవల ఆటిజం, ఇతర వైకల్యాల కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, గర్భధారణ ప్రణాళిక దశలోనే సరైన పోషకాహారం, వైద్య సలహాలు తీసుకోవాలని సూచించారు. రక్తహీనత (అనీమియా), సికిల్ సెల్ వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని తెలిపారు. వరంగల్ ప్రాంతంలో హిమోగ్లోబిన్ లోపం తక్కువగా ఉన్నప్పటికీ నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. గర్భిణీలు టిఫ్ఫా స్కానింగ్ సహా అవసరమైన అన్ని వైద్య పరీక్షలను సమయానికి చేయించుకోవాలని సూచించారు. ప్రసవానంతరం మానసిక ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్న ఆమె, సిజేరియన్ ప్రసవాలను తగ్గించి సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని వైద్య అధికారులకు సూచించారు. కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపొందించడం ద్వారా తల్లి-శిశు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న మహిళల ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని, వైద్య సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, డీఎంఅండ్‌హెచ్ఓ డా. అప్పయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మహిళా అధికారులు పాల్గొన్నారు.

# మంచినీటిలో డ్రైనేజీ కలవకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలి-హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు



**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 8**



బాగ్‌లింగంపల్లిలో మంచినీటిలో డ్రైనేజీ కలిసివస్తున్న సమస్యపై హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరుతూ ఫోరం ప్రతినిధులు వాటర్ వర్క్స్ జీఎం టి. శ్రీధర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమస్యపై చర్చించిన జీఎం, వెంటనే తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్ సి ఎఫ్ ప్రధాన కార్యదర్శి వీరయ్యతో పాటు శ్రీనివాసరావు, మోహన్ నాయుడు, రితీష్, సత్యనారాయణ, రమణ, కిరణ్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు. బాగ్‌లింగంపల్లిలోని ఎల్ఐజి క్వార్టర్స్ బ్లాక్ 35, 36, 37 లైన్లలో గత వారం రోజులుగా మంచినీటిలో డ్రైనేజీ కలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనతో కూడిన నీరు రావడంతో కొందరు మంచినీరు వినియోగించడాన్ని మానేసి, మినరల్ వాటర్‌పై ఆధారపడుతున్నారు. కలుషిత నీరు తాగడం వల్ల వ్యాధులు వస్తాయనే భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇదే సమస్యపై గతంలో కూడా పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు తాత్కాలిక చర్యలకే పరిమితమయ్యారని హెచ్ సి ఎఫ్ ప్రతినిధులు తెలిపారు. ఇటీవల ఫిర్యాదు అందుకున్న వెంటనే జీఎం ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్య పునరావృతమవుతుందని, శాశ్వత పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని హెచ్ సి ఎఫ్ డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది.

# విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్. ఎల్లయ్య



**తెలుగు గళం న్యూస్ గజ్వేల్, ఏప్రిల్ 08**
జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ డివిజన్ కార్యాలయం ముందు ఆర్టిజన్స్ పీస్ రేట్ కార్మికులు బుధవారం రోజు ఉదయం 9 గంటల నుండి సమ్మెకు దిగారు. ఈ సమ్మెను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్. ఎల్లయ్య మాట్లాడారు. ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్పీ రూల్స్ అమలు చేసి, వారి విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అన్మాండ్ వర్కర్లను విద్యుత్ సంస్థల్లో విలీనం చేయాలని కోరారు. పీస్ రేట్ కార్మికులకు జీఓ నెంబర్ 11 ప్రకారం 30 రోజుల పరిధిలో వేతనాలు కల్పించాలని తెలిపారు. గత ప్రభుత్వం విలీనంపై హామీలు ఇచ్చి అమలు చేయకపోవడంతో కార్మికులు అన్యాయానికి గురయ్యారని ఎల్లయ్య అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని, విద్యుత్ కార్మికుల కుటుంబాల్లో వెలుగు నింపాలని కోరారు. ఇప్పటికే డిపార్ట్‌మెంట్‌లో విలీనం చేసి రెగ్యులర్ చేసిన విధంగానే మిగతా కార్మికులను కూడా రెగ్యులర్ చేయాలని సూచించారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని, కార్మికులందరూ ఐక్యంగా పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సమ్మెకు రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీఏఈ జేఏసీ గజ్వేల్ డివిజన్ చైర్మన్ సిరినేని భూపతి రాజు, కన్వీనర్ వై. శ్రీధర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్లేష్, వైస్ చైర్మన్ దూలం యాదగిరి గౌడ్, ఖలీల్ పాషా, కో-కన్వీనర్ చంద్రం యాదవ్, స్వామి, కోశాధికారి కుంట కిషన్, జాయింట్ సెక్రటరీ శ్రావణ్ రెడ్డి, జంగీర్, బుచ్చిరెడ్డి, బాలకిషన్ బాబు, బండ్ల శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంభానికి వేదికగా అంగన్వాడీ -- చిన్నారుల భవిష్యత్తుకు శ్రావణి ఆశీర్వాదం





**తెలుగు గళం (భద్రాద్రి కొత్తగూడెం 08)**ఏప్రిల్ కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ పరిధిలోని స్థానిక నాయకులగూడెం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి ఈ రోజు సందర్శించారు. గ్రామంలోని చిన్నారుల విద్యా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, అంగన్వాడీ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా చిన్నారుల విద్యా ప్రస్థానానికి శ్రీకారం చుట్టే సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఆమె చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. అక్షరాభ్యాసం ద్వారా పిల్లలలో విద్యపై ఆసక్తి పెంపొందుతుందని, ఇది వారి భవిష్యత్తు నిర్మాణానికి బలమైన పునాది అవుతుందని తెలిపారు. చిన్నారులకు అక్షరాల పరిచయం చేస్తూ, చదువు జీవితాన్ని మార్చే శక్తి అని వివరించారు. చిన్నారులను ఆశీర్వదిస్తూ, వారు ఉన్నత స్థాయికి ఎదిగి తమ కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, స్థానిక పెద్దలు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. గ్రామస్థుల సమక్షంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది

# అక్రమ గుడుంబా తయారీపై కొయ్యూరు పోలీసుల మెరుపు దాడులు

**ఇద్దరు అరెస్ట్--పెద్ద మొత్తంలో గుడుంబా,బెల్లం పానకం స్వాధీనం**





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి మల్హర్‌రావు**
భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం కొయ్యూరు పరిధిలో అక్రమ గుడుంబా తయారీపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ ప్రత్యేక చర్యల్లో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, మల్హర్‌రావు మండలం కొండంపేట గ్రామానికి చెందిన కొరకాని సమ్మయ్య (40) అక్రమంగా గుడుంబా తయారు చేస్తుండగా పట్టుబడ్డాడు. అతని వద్ద నుండి సుమారు 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అదనంగా అక్కడే తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన చీర్ల రాజేశ్వరి (50) కూడా గుడుంబా తయారీలో నిమగ్నమై ఉండగా పోలీసులు పట్టుకున్నారు. ఆమె వద్ద నుండి 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, సుమారు 50 లీటర్ల బెల్లం పానకాన్ని నాశనం చేశారు. ఈ ఘటనలపై ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ గుడుంబా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా కొయ్యూరు ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ, గ్రామాల్లో జరుగుతున్న ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించగలమని ఆయన పేర్కొన్నారు.

# పెద్దన్న ఆశయాల సాధన కోసం పని చేస్తాం:మోరంపూడి"

**- సత్యం 33 వ వర్ధంతి"**



**వేంసూరు,ఏప్రియల్08(తెలుగు గళం) న్యూస్:** అమరజీవి కామ్రేడ్ పెద్దన్న సత్యం ఆశయాల సాధన కోసం పని చేస్తామని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు తెలిపారు. బుధవారం రాత్రి వేంసూరు మండల పరిధిలోని లింగపాలెం గ్రామంలో పెద్దన్న 33 వర్ధంతి సభను గ్రామ సీపీఎం శాఖా, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాండు మాట్లాడుతూ నేటి పాలకులు వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీలకతీతంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సభకు గ్రామ శాఖా కార్యదర్శి కొత్తా అప్పారావు అధ్యక్షత వహించారు. రైతు సంఘం డివిజన్ నాయకులు రావుల రాజబాబు, సీనియర్ నేత కొత్తా సత్యనారాయణ, కొలికపోగు సర్వేశ్వరరావు లు ప్రసంగించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించారు. చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో: మోరంపూడి వెంకటేశ్వరరావు, మల్లూరు చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ ఎర్రా రమేష్, ఎర్రా సత్యనారాయణ, సింగపోగు కేశవరావు, రాయల చెన్నారావు, సుజాత, బేతినీ చెన్నయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

**భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలన్న కలెక్టర్ రాహుల్ శర్మ**








**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలలో ఉన్న ఈవీఎం గోదాంను ఆకస్మికంగా పరిశీలించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా నిర్వహించిన ఈ సందర్శనలో గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాం పరిసర భద్రత, ప్రవేశ నియంత్రణ విధానాలు, సీసీ కెమెరాల పనితీరును స్వయంగా పరిశీలించిన కలెక్టర్, అన్ని ఏర్పాట్లు పటిష్ఠంగా కొనసాగుతున్నాయో లేదో తెలుసుకున్నారు. అనంతరం లాక్ బుక్‌లో సంతకం చేసి తనిఖీ వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత భద్రత అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈవీఎం గోదాంను నిరంతరం కట్టుదిట్టమైన భద్రతా నిబంధనల కింద పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో నిర్ధారించుకోవాలని, ఏ చిన్న లోపం కూడా చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా గోదాంలో భద్రతా సిబ్బంది పహారా విధులను క్రమబద్ధంగా నిర్వహించడంతో పాటు, రిజిస్టర్‌లలో ప్రతి అంశాన్ని సరిగ్గా నమోదు చేయాలని సూచించారు. సాంకేతిక సదుపాయాల నిర్వహణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ తనిఖీలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ అబ్బాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోటు రంగారావు పై ఉపా చట్టం కింద కేసు, నోటీస్ ఇవ్వడాన్ని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ఖండన!

**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఏప్రిల్ 09, ఖమ్మం జిల్లా :**
సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ ఐ ఏ) ఉపా చట్టం కింద కేసు, నోటీసు జారీ చేయడాన్ని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ తరఫున, తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఒక ప్రకటన లో తెలియజేశారు. పేద ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న నాయకులపై ఇలాంటి దేశద్రోహం తరహా కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న వారిని కేసులు, బెదిరింపులతో అణచివేయాలని ప్రయత్నించడం సరైంది కాదు. ఇది ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య. పోటు రంగారావు వంటి ప్రజా నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వం పునరాలోచన చేయాలని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి కాకుండా, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేయాలని నున్నా తన ప్రకటన లో కోరారు.



# జిల్లా ఆసుపత్రి పరిస్థితులపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆగ్రహం

**- కలెక్టర్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ--పారిశుద్యం,సిబ్బంది నిర్లక్ష్యంపై హెచ్చరికలు**





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఆయన, వివిధ విభాగాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాజువాల్టీ, ల్యాబొరేటరీ, ఎంఆర్ఐ, ఔట్‌పేషెంట్ విభాగాలను తనిఖీ చేసి వైద్య సేవల పరిస్థితిని తెలుసుకున్నారు. క్యాజువాల్టీలో కేవలం ఆరు పడకలు మాత్రమే ఉండడంతో అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వైద్యులు వివరించగా, వెంటనే 15 పడకలతో కొత్త క్యాజువాల్టీ నిర్మాణానికి ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని టీజీఎంఐడీసీ అధికారులను ఆదేశించారు. ల్యాబ్‌లో అవసరమైన పరికరాల లభ్యతపై విచారించిన ఎమ్మెల్యే, ఆసుపత్రిలో పారిశుద్యం దయనీయంగా ఉండటం, వార్డులు పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం గమనించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు అందాల్సిన ప్రాథమిక సౌకర్యాలు సరైన స్థాయిలో లేవని పేర్కొన్నారు. సిబ్బంది సమయపాలన పాటించకపోవడం, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించడం వంటి అంశాలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తూ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఆసుపత్రి నిర్వహణ బాధ్యత వహిస్తున్న అధికారులను కఠినంగా హెచ్చరిస్తూ, పారిశుద్యం, నిర్వహసిబ్బంది హాజరు, పనితీరును మెరుగుపరచాలని ఆదేశించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేస్తూ, అవసరమైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలని సూచించారు. ఇకపై నిర్లక్ష్యం కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోని మహిళా క్యాంటీన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే, రోగి బంధువులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. క్యాంటీన్‌లో పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో కలిసి టిఫిన్స్ రుచిచూశారు. ఈ తనిఖీలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆసుపత్రి పర్యవేక్షకులు డా. రాజేంద్రప్రసాద్, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహ స్థాపనకు వినతి

**- వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డికి మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ వినతి పత్రం**



**తెలుగు గళం న్యూస్ హనుమకొండ**

కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో బంజారా సమాజ ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యుడు అజ్మీర సీతారాం నాయక్,ప్రొఫెసర్ సురేష్ లాల్,విశ్వవిద్యాలయ ఆచార్యులు,విద్యార్థి నాయకులు కలిసి వైస్ ఛాన్సలర్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఇప్పటికే అనేకమంది సంఘసంస్కర్తల విగ్రహాలు ప్రతిష్టించబడ్డాయని,అదే విధంగా బంజారా సమాజానికి ఆరాధ్యదైవంగా,గొప్ప సంఘసంస్కర్తగా నిలిచిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సేవా తత్వం,ఆధ్యాత్మికత,సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన సేవాలాల్ మహారాజ్ ఆశయాలు విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు దోహదపడతాయని వివరించారు. బంజారా విద్యార్థి నాయకులు,ఆచార్యుల విన్నపాన్ని దృష్టిలో ఉంచుకొని,గతంలో వైస్ ఛాన్సలర్ ఇచ్చిన హామీ మేరకు విగ్రహ స్థాపనకు అనువైన స్థలాన్ని పరిశీలించి,తగిన చర్యలు తీసుకోవాలని అజ్మీర సీతారాం నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం,ఓఎస్డీ ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి,డాక్టర్ ఇస్తారి,డాక్టర్ రమేష్,డాక్టర్ దీపజ్యోతి,డాక్టర్ రాజు,ఈసీ మెంబర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్,డీఆర్ శ్రీధర్‌తో పాటు విద్యార్థి నాయకులు డాక్టర్ రాజునాయక్,డాక్టర్ వెంకట్,డాక్టర్ వెంకటేశ్వర్లు, వెంకట్, సుమన్, అశోక్ నాయక్, నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన వైస్ ఛాన్సలర్,సంబంధితఅధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

# గురుకులాల అభివృద్ధికి రూ.2.38 కోట్లు- -విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనపై దృష్టి





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

భూపాలపల్లి నియోజకవర్గంలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ఈ నేపథ్యంలో జంగేడు గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం, మౌలిక వసతుల కల్పన కోసం రూ.38 లక్షల వ్యయంతో చేపట్టనున్న పనులకు బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని జంగేడు, ఘనపూర్, రేగొండ, టేకుమట్ల మండలాల్లో ఉన్న కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలల అభివృద్ధికి మొత్తం రూ.2 కోట్ల 38 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో ప్రహరీ గోడల నిర్మాణం, లైటింగ్ సదుపాయాల ఏర్పాటు, గ్రౌండ్ లెవలింగ్, వాటర్ ప్లాంట్ల ఏర్పాటు, మరమ్మతులు తదితర పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ పనులన్నీ వేసవి సెలవుల్లో పూర్తిచేసి పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే నాటికి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి జూన్ 12 నాటికి విద్యార్థులకు యూనిఫామ్‌లు,షూస్,పాఠ్యపుస్తకాలు అందజేస్తామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం ద్వారా ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అలాగే 14--15 సంవత్సరాల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పీవీ టీకాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ,ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తూ మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్‌లు, పుస్తకాలు, షూస్ అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభించిన గడిపర్తి"



**వేంసూరు,ఏప్రియల్08(తెలుగు గళం) న్యూస్:** వేంసూరు మండల పరిధిలోని జయలక్ష్మిపురం గ్రామం నందు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంను సర్పంచ్ గడిపర్తి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో: ఉప సర్పంచ్ జయరాజు,మార్కెట్ కమిటీ సభ్యులు వేముల చిట్టెమ్మ,గ్రామ పెద్దలు మరియు గ్రామ రైతులు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మసాగర్‌లో చలివేంద్రం ప్రారంభం




**ధర్మసాగర్ (తెలుగు గళం) ఏప్రిల్ 08:**

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ధర్మసాగర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ మాచర్ల జ్యోతి ఎలియా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మండుతున్న ఎండల్లో గ్రామ ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్ , గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ కొత్తగూడెం జిల్లా కమిటీ ఎన్నిక

**రుద్రంపూర్, ఏప్రిల్ 08 :** తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీని కొత్తగూడెంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా రహనుమా-ఏ-దక్కన్ జాతీయ దినపత్రిక కొత్తగూడెం జిల్లా బ్యూరోగా పనిచేస్తున్న ఎండీ.యాకూబ్ పాషా, ఉపాధ్యక్షుడిగా రహనుమా-ఏ-దక్కన్ కొత్తగూడెం నియోజకవర్గ రిపోర్టర్ ఎండీ.జలీల్, ప్రధాన కార్యదర్శిగా మున్సిఫ్ ఉర్దూ చానల్ జిల్లా రిపోర్టర్ ఉప్పల్, సహాయ కార్యదర్శిగా మున్సిఫ్ పత్రిక రిపోర్టర్ ఎండీ రఫీ, కోశాధికారిగా మాజీద్ ఖురేషి, సభ్యులుగా ఎండీ అన్వర్, ఎంఏ నయీమ్‌ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను ఖమ్మం నుండి వచ్చిన టీయూడబ్ల్యూజేయూ జిల్లా అధ్యక్షుడు షేక్ అహద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ రెండు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగనుంది.

# దివ్యాంగురాలైనదళిత మహిళ పండ్ల కొట్టును దౌర్జన్యం గా ఖాళీ చేయించిన యజమాని

**- 4 లక్షల రూపాయలు నష్టం చేసారంటూ బాధితురాలి ఆవేదన**
**- ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని బెదిరింపులు.**
**- న్యాయం చేయాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు**
**- తీవ్రంగా ఖండించిన జాతీయ దళిత సంఘం ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు, ఏజెన్సీ ఏరియా గౌడ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కంటే కేశవ్ గౌడ్..**



**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్08(తెలుగు గళం)న్యూస్:**

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం మర్లపాడుకు చెందిన దివ్యంగురాలైన దళిత మహిళ,రేషన్ దుకాణం డీలర్ తుంగా విజయలక్ష్మి భర్త లక్ష్మయ్య అనే దివ్యాంగ మహిళ కుటుంబపోషణ నిమిత్తం మర్లపాడు గ్రామ సెంటర్ లో గత 7సంవత్సరాలనుండి మహంకాళి జగన్నాధంకి చెందిన ఖాళీ స్థలాన్నినెలకురూ.7000లకు అద్దెకు తీసుకొని ఫ్రూట్స్, జ్యూస్ మరియు కిరాణా షాప్ పెట్టుకొని కుటుంబాన్ని పోషించుకుంటూ ఇద్దరుసంతానంతోజీవిస్తున్నారు. అడ్వాన్స్ గా రూ.60.000 లు ఇచ్చి రెంటల్ అగ్రిమెంట్ రాసుకుని అప్పటి నుంచి ఆమెఆస్థలంలోవ్యాపారంచేసుకుంటూజీవిస్తున్నారు. ఈ క్రమంలో స్థల యజమాని అయిన మహంకాళీ జగన్నాధం ఒక రోజు షాప్ దగ్గరికి వచ్చి ఈ నెల నుంచి రూ18000 లు పెంచుతున్నాను అద్దె ఇవ్వాలి అని అన్నారు అని దీంతో ఆమె అదేంటండి ఒకే సారి ఇంత అద్దె పెంచితే మేమెలా భరించాలి? ఎలా బ్రతకాలి?అని అడగటం జరిగింది. ఈ క్రమంలో మీరు తొందరగా ఖాళీచేస్తే ఇతరులు షాప్ పెట్టుకుంటారంట రూ.20000లు అద్దె ఇస్తాను అంటున్నారు. మీరు ఖాళీ చేయండి అని అన్నారు. ఆమె ఇదే విషయమై కుటుంబ సభ్యులతో తర్జన భర్జన పడుతున్న క్రమంలో జగన్నాధం అల్లుడైన ఆంధ్రా ప్రాంతానికి చెందిన కొరిపల్లి నాగ సుబ్బారావు ముందస్తు సమాచారం మాకు ఇవ్వకుండా దౌర్జ్యన్యంగా మా షాప్ లోకి వచ్చి షాప్ లోని ఫ్రూట్స్, మిక్సీజార్లు, రోడ్ మీదకి పారవేయటం జరిగింది. ఫ్రిడ్జ్, కాటాలు,విద్యుత్ మీటర్ ధ్వంసం చేశారు. కౌంటర్ లో ఉన్నా రూ.25000 లు కూడా తీసుకున్నారు. కౌంటర్ తాళాలుకూడాదౌర్జన్యం గాలాక్కుపోయారు. ఇదే విషయం పై వేంసూరు పోలీస్ వారికి సదరు జగన్నాధం పై కంప్లైయింట్ చేయగాపట్టిం చుకోలేదు. పెద్దమనుషుల్లో మాట్లాడుకోమన్నారు. వెళ్లి స్థానిక నాయకుడు చెన్నకేశవ రెడ్డి దగ్గరికి వెళ్లి విషయం చెప్పగా నేను మాట్లాడుతాను అయితే నేను మాట్లాడి సెట్ చేస్తా లక్ష రూపాయలు ఖర్చు అవుతుంది అని అన్నారు. మేము అది నమ్మి సిఎన్ఆర్ హోటల్ యజమాని అయిన భీమిరెడ్డి చెన్నకేశవరెడ్డి కి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. 30 వేల రూపాయలు ఫోన్ పే చేసాము మిగతావి బై హ్యాండ్ 70000 రుపాయలు ఇచ్చాము అయినా పని చేయలేదు మరల ఎప్పటిలాగే మహంకాళి జగన్నాధం మమ్మల్ని ఇబ్బంది పెడుతుండటంతో భీమిరెడ్డి చెన్న కేశవరెడ్డి ని నిలదీసి అడుగగా మీకు చేతనైనది చేసుకోండి మా వెనుక ఎమ్మెల్యే ఉన్నారుఅనిఅన్నారు. ఆదివారంఅనగాది.05/04/2026 అర్ధరాత్రి వివాదాస్పద స్థలంలో ఉన్న బడ్డీ కొట్టు 50000 రూపాయల విలువ చేసే ఫ్రూట్స్ ,ట్రేలు మరియు ఫ్రిడ్జ లు అన్నిటినీ ధ్వంసం చేసి బడ్డీ ని దూరంగా నెట్టి వేశారు. అక్కడే చిప్స్ అడ్డంగాపోసారు. ఉదయాన్నే చూసి పోలీస్ స్టేషన్ లో కంప్లెయింట్ ఇవ్వగా ఇది సివిల్ మ్యాటర్ మాకు సంబంధం లేదు అని ఫిర్యాదు తీసుకోలేదు అని సత్తుపల్లి పట్టణంలో జాతీయ దళిత సంఘం ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు, ఏజెన్సీ ఏరియా గౌడ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు కంటే కేశవ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితురాలు వాపోయారు. వారు చేసిన ఈ విధ్వంసకర సంఘటనలో దివ్యాంగురాలినైన నాకు సుమారు 4 లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగింది దీనిపై ఉన్నతాధికారులు కలెక్టర్ ఖమ్మం, కమీషనర్ ఆఫ్ పోలీస్ ఖమ్మంవారుచర్యలుతీసుకోవాల్సిందిగా,మాకున్యాయంచేయాలనికోరుతున్నాము అని అన్నారు.

# వరంగల్‌డకొండపర్తి ఆర్టీసీ కొత్త బస్సు సర్వీస్ ప్రారంభం

**- వరంగల్, సింగారం, నరసింహులగూడెం, ముల్కలగూడెం మీదుగా బస్సు రూట్ ఏర్పాటు**
**- గ్రామాల ప్రజలు ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచన**
**- కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తోంది**
**- రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 290 కోట్ల మహిళల ఉచిత ప్రయాణాలు నమోదు**
**- మహిళలకు దాదాపు 10 వేల కోట్ల రూపాయల ప్రయాణ చార్జీల ఆదా**




**తెలుగు గళం న్యూస్ వరంగల్ జిల్లా:నాయుడు పంపు జంక్షన్/ఏప్రిల్ 8**

హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పరిధిలోని పలు గ్రామాల ప్రజలు గత కొద్ది రోజులుగా తమ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేయగా వెంటనే స్పందించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సంబంధిత ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. దీనికి స్పందించిన ఆర్టీసీ అధికారులు వరంగల్ నుంచి కొండపర్తి వరకు కొత్త బస్సు సర్వీస్‌ను వయా తిమ్మాపూర్, సింగారం, నర్సింహులగూడెం, ముల్కలగూడెం గ్రామాల మీదుగా నడిపేలా ఏర్పాట్లు చేశారు. బుధవారం ప్రారంభమైన ఈ బస్సు సర్వీస్‌ను ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి,ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..

ఈ బస్సు సర్వీస్ ద్వారా తిమ్మాపూర్, సింగారం, నర్సింహులగూడెం, ముల్కలగూడెం తదితర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు మరియు సాధారణ ప్రజలకు ఈ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ బస్సు సర్వీస్ వెళ్లే మార్గంలోని గ్రామాల ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఇప్పటికే భారీగా లాభం చేకూరిందని చెప్పారు. ఇప్పటి వరకు మహిళల ఉచిత ప్రయాణాల ద్వారా సుమారు 290 కోట్ల ప్రయాణాలు జరిగాయని, దాదాపు 10 వేల కోట్ల రూపాయల మేర మహిళా ప్రయాణికుల చార్జీల ఆదా జరిగినట్లు ఆయన వెల్లడించారు. మహిళలకు ఆర్థిక భారం తగ్గించడంతో పాటు వారికి సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రవాణా సౌకర్యాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే నాగరాజు కృషితో వరంగల్ నుంచి కొండపర్తి వరకు తిమ్మాపూర్, సింగారం, నర్సింహులగూడెం, ముల్కలగూడెం గ్రామాల మీదుగా కొత్త బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేశారు. నేడు ఈ బస్సు సర్వీస్ ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ తమ గ్రామానికి ఎన్నో ఏండ్లుగా ఉన్న బస్సు ప్రయాణ కలను నెరవేర్చిన ఎమ్మెల్యే నాగరాజు కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా స్పందిస్తూ తమ గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించినందుకు ఎమ్మెల్యే నాగరాజు కు గ్రామస్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ బస్సు సర్వీస్ వల్ల గ్రామాల ప్రజలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, ఆర్టీసీ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

# సింగరేణి సత్తుపల్లి ఏరియాలో పూలే, అంబేద్కర్ జయంతి వేడుకలకు సన్నాహాలు'





**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 8(తెలుగుగళం)న్యూస్:** సింగరేణి సత్తుపల్లి ఏరియా కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

వేడుకల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు సంబంధిత లైజన్ అధికారులు, యూనియన్ ప్రతినిధులతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాల అమలులో సమన్వయం పాటిస్తూ విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, జీఎం కార్యాలయ ప్రత్యేక అధికారి బొల్లం శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ కె. సోమశేఖర రావు, సివిల్ విభాగం సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ. రవి కుమార్, బీసీ లైజన్ అధికారి బుడగం రామకృష్ణ, సంక్షేమ అధికారులు, ఎస్సీ/ఎస్టీ లైజన్ అధికారులు, ఇతర అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.

# యస్టీటి ఉపాధ్యాయుల మండల ఫోరం నూతన కమిటీ ఎన్నిక



**తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా.**
యస్జీటి ఉపాధ్యాయుల మరిపెడ మండల ఫోరం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు పెనుగొండ ప్రవీణ్ కుమార్ తెలిపారు.యస్జీటి ఫోరం మరిపెడ మండల అధ్యక్షుడిగా గండి కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ భరత్, కోశాధికారిగా తల్లాడ శ్యామ్,గౌరవ అధ్యక్షులు గాజి.వెంకన్న,జి.మంగిలాల్ ఉపాధ్యక్షులుగా యం.లింగయ్య,యం.చంద్రశేఖర్,కె. కార్యదర్శులుగా యస్,రజిత,జి.శోభారాణి,సంయుక్త కార్యదర్శులుగా బి.విజయ్ కిరణ్,జె.వినోద్ కుమార్,జిల్లా కౌన్సిలర్ లుగా పి.యాదగిరి,డి.లింగయ్య,వి. సాంబశివరావు,పి.వీరన్న,సోషల్ మీడియా కన్వీనర్ గా వి.రాజశేఖర్ ఎన్నికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యస్జీటి ఉపాధ్యాయుల హక్కుల కోసం అవిశ్రాంతంగా పని చేయాలని అన్నారు.యస్జీటి లో పై వివక్ష రూపు మాపే వరకు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.రాబోయే ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలలో యస్జీటి లకు ఓటు హక్కు కల్పించాలని అన్నారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం-- డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్ హెచ్చరిక

**పీసీపీఎన్డీటీ చట్టం అమలుపై జిల్లా సలహా కమిటీ సమావేశం**

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

భూపాలపల్లి జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం పూర్తిగా చట్ట విరుద్ధమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ మధుసూదన్ స్పష్టం చేశారు.బుధవారం ఐడీఓసి కార్యాలయంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పీసీపీఎన్డీటీ చట్టం అమలుపై జిల్లా సలహా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గర్భస్థ శిశువు లింగాన్ని నిర్ధారించడం చట్టరీత్యా నేరమని,ఎవరైనా స్కానింగ్ కేంద్రాల్లో ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తే రూ.10 వేల జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు.లింగ నిర్ధారణ వంటి అక్రమ చర్యలను అరికట్టడంలో వైద్యులు,స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలు తప్పనిసరిగా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు.ప్రతి కేంద్రంలో పరికరాలను నిర్వహిస్తున్న వైద్యుల



వివరాలను నమోదు చేయడంతో పాటు గర్భిణులకు తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు.అలాగే వైద్యుల వివరాలు,స్కానింగ్ రుసుములను గోడలపై స్పష్టంగా ప్రదర్శించాలి.గర్భిణుల స్కానింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేసి వారి సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా లింగ నిర్ధారణ నిషేధంపై అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు,పోస్టర్లు ఏర్పాటు చేయాలని,ప్రైవేట్ ఆస్పత్రులు స్కానింగ్ కేంద్రాలు గర్భిణులు,వారి కుటుంబ సభ్యులకు చట్టంపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో పీఓ డాక్టర్ శ్రీదేవి,డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ దేవేందర్,డాక్టర్ సుధాకర్,డాక్టర్ సంధ్య,ఎన్‌జీవో ప్రతినిధి శ్యాంప్రసాద్,డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు గళం న్యూస్ కథనంతో కదిలిన ఫారెస్ట్ అధికారులు

**- అక్రమ కలప నిల్వలపై ఎస్సార్ కళాశాల యాజమాన్యం పై కేసు నమోదు**




**తెలుగు గళం న్యూస్ న్యూస్ హన్మకొండ/కాజీపేట ఏప్రిల్ 07**
పర్యావరణ పరిరక్షణపై తెలుగు గళం న్యూస్ మార్చి 14న ప్రచురించిన వార్త కథనం ప్రభావంతో ఫారెస్ట్ అధికారులు స్పందించి అక్రమ కలప నిల్వపై కేసు నమోదు చేశారు.హనుమకొండ జిల్లా కాజీపేట మండలం బట్టుపల్లి గ్రామంలోని ఎస్సార్ కాలేజ్ ఏవీఆర్ క్యాంపస్‌లో అక్రమంగా కలప నిల్వ ఉన్నట్టు తెలుగు గళం న్యూస్ వెలుగులోకి తీసుకురావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.అనంతరం ఘటనాస్థలిని పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు దర్యాప్తు చేపట్టి, కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి పై కేసు నెంబర్ 1372/28-డిటి: 04-04-2026 కింద పి.ఓ.ఆర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అధికారుల వివరాల ప్రకారం స్వాధీనం చేసుకున్న వేప కలప సుమారు 1.39 క్యూబిక్ మీటర్లుగా గుర్తించారు.దీనిపై రూ.5,000 జరిమానా విధించారు. ఈ చర్యలు వాల్టా చట్టం కింద తీసుకున్నట్లు వెల్లడించారు.అయితే, స్థానికుల వాదన ప్రకారం నాలుగు ట్రిప్పుల కలప ఉన్నప్పటికీ, ఫారెస్ట్ అధికారులు కేవలం ఒక ట్రిప్పుగా మాత్రమే నమోదు చేయడం అనుమానాలకు తావిస్తోంది. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలికితీయాలని పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.మీడియా కథనానికి స్పందించి అధికారులు చర్యలు తీసుకోవడం సానుకూల పరిణామమని, ఇకపై అక్రమ కలప రవాణాపై కఠిన చర్యలు కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

# తల్లి ఆరోగ్యం సురక్షితంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం

**తెలుగు గళం న్యూస్ వరంగల్ అర్బన్/ఏప్రిల్ 8**
వరంగల్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో " సేఫ్ మదర్స్ డే" లో భాగంగా నేడు వరంగల్ సికేఎం మెటర్నిటీ హాస్పిటల్ నిర్వహించిన "సేఫ్ మదర్ డే" కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాస్పిటల్‌ను సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న గర్భిణీ స్త్రీలను పరామర్శించి, వారికి వైద్యులు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే అవసరమైన వైద్య సదుపాయాలు అందుతున్నాయా అనే విషయాన్ని కూడా ఆరా తీశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..తల్లి ఆరోగ్యం సురక్షితంగా ఉండడం సమాజ అభివృద్ధికి అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రతి గర్భిణీ మహిళకు సురక్షిత ప్రసవం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. గర్భధారణ సమయంలో మహిళలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సూచనలు పాటించడం మరియు పోషకాహారం తీసుకోవడం చాలా అవసరమని పేర్కొన్నారు.
ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా అందిస్తున్న



వైద్య సేవలు, పరీక్షలు, మందులు మరియు ఇతర సదుపాయాలు మహిళలు తప్పకుండా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారికి అవసరమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండేలా కుటుంబ సభ్యులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వారి ఆహారం, విశ్రాంతి మరియు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే శిశువు ఆరోగ్యంగా జన్మిస్తాడని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది దోహదపడుతుందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం, శిశు సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. సేఫ్ మదర్ డే వంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.ప్రతి గర్భిణీ మహిళ సురక్షిత ప్రసవం పొందేలా అందరూ కలిసి పనిచేయాలని, తల్లి మరియు శిశువు ఆరోగ్యం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రజల్లో మరింత చైతన్యం ఏర్పడాలని ఆయన ఆకాంక్షించారు...ఈ కార్యక్రమంలో సి కె ఎం మెటర్నిటీ హాస్పిటల్ సూపర్డెంట్, వైద్యులు, సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, తల్లులు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మమ్మల్ని ఏడిపించి వాళ్లేం బాగుపడుతారు.. ఫుట్‌పాత్‌పై షాపు కోల్పోయిన బాధిత మహిళ

జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాల పేరుతో మల్కాజ్‌గిరిలో బుల్డోజర్లతో రంగంలోకి దిగి ఫుట్‌పాత్‌పై ఉన్న చిరు వ్యాపారుల షాపులు తొలగించారని తెలిసిందే. షాపుల యజమానులు సామాన్లు సర్దుకునే సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా అధికారులు కనికరించకుండా నిర్దాక్షిణ్యంగా కట్టుబట్టలతో రోడ్డుపై వదిలేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులు జేసీబీలతో వారి షాపులను నేట మట్టం చేశారు.ఫుట్‌పాత్‌పై చిరు వ్యాపారాలు



చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నచిరు వ్యాపారుల పట్ల పోలీసుల పహారాలో జీహెచ్ఎంసీ అధికారులు దౌర్జన్యం చేయడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీ కాళ్లు మొక్కుతా సార్ 5 నిమిషాలు టైం ఇవ్వండన్న ఇవ్వలేదని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 20, 30 మంది పోలీసులు వచ్చి మమ్మల్ని ఈడ్చి పడేశారు. పొద్దున నుండి చాయ్ తాగడానికి డబ్బులు లేవు.. ఇప్పుడు మేము భిక్షం అడుక్కోవాల్సిన పరిస్థితి వచ్చింది మమ్మల్ని ఏడ్పించి వాళ్ళు ఏమీ బాగుపడుతారని బాధిత మహిళ కన్నీటి పర్యంతమైంది.20 రోజుల కింద కూడా మీ షాపులకు ఫైన్ కట్టాలని రూ.5 వేలు కట్టించుకున్నారు.. అప్పుడు కూడా మా షాపులు ఇక్కడ ఉండకూడదని చెప్పలేదు. మాకు కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదంది. ఉన్నట్లు ఉండి ఇలా మా షాపులు కూల్చేస్తే మేము ఇప్పుడు ఎక్కడ బ్రతకాలి.. ఏం చేయాలి. నాకు షుగర్, బీపీ ఉంది.. పొద్దున నుండి తల నొప్పిగా ఉంది. మా ప్రాణాలు పోయినా సరే మేము ఇక్కడ నుండి వెళ్లమని స్పష్టం చేసింది.మా తల్లిదండ్రులు ఇక్కడే ఉన్నారు.. మేము ఇక్కడే పుట్టి పెరిగాం. ఇన్నేళ్ల నుండి ఎవరూ ఏమనలేదు.. ఈ రేవంత్ రెడ్డి వచ్చాకనే మా ఇండ్లు కూల్చేశాడని మరో బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. లక్షలు లక్షలు అప్పు చేసి షాపు పెట్టుకుంటే దాన్ని కూల్చేశారు.. మేమెలా బ్రతకాలంటూ మల్కాజ్‌గిరిలో ఫుట్‌పాత్‌పై షాపు కోల్పోయిన మహిళ వాపోయింది.

# వేలేరు గ్రామంలో టిబి ముక్త భారత్ కార్యక్రమం -- వైద్య శిబిరానికి మంచి స్పందన





**వేలేరు, ఏప్రిల్ 08 తెలుగు గళం:** క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన టిబి ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా వేలేరు గ్రామపంచాయతీ ఆవరణలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఊపిరితిత్తుల ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించడంతో పాటు పలు రకాల ఆరోగ్య పరీక్షలు కూడా చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, వేలేరు గ్రామ సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ, క్షయ వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామంలో ఇటువంటి వైద్య శిబిరాలు మరికొన్ని ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ శిబిరంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీకర్, వైద్యురాలు విశాలి, ఆరోగ్య విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు కుమారస్వామి, ప్రభావతి, ఆరోగ్య సహాయకులు కనకమ్మ, ప్రసాద్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 120 మంది గ్రామ ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు.

# సత్తుపల్లి లో జయశంకర్ బడి బాట”

**- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రెహానాబేగం కమల్ పాషా”**





**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 8(తెలుగుగళం) న్యూస్:** పీఎంఎస్‌హ్రీ ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. కొత్త విద్యా సంవత్సరానికి విద్యార్థుల నమోదు కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రిహన కమల్ పాషా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రిహన కమల్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యను తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవడం అవసరమని పేర్కొన్నారు.మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదు పెంపుతో పాటు మధ్యలో చదువు మానివేతను నివారించడం, నాణ్యమైన విద్య అందించడం ప్రధాన లక్ష్యమని వివరించారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శైల కుమారి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో గరిష్ట సంఖ్యలో విద్యార్థులను చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి పాఠశాలలో చేరి మెరుగైన విద్యను పొందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో: పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కమల్ పాషా, 18వ వార్డు కౌన్సిలర్ మానస రాము, మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శైల కుమారి, పాఠశాల సిబ్బంది రాణి కుమారి, సరిత, అబ్దుల్ మజీద్, వెంకటలక్ష్మి, అంగన్వాడీ ఉపాధ్యాయులు కృష్ణకుమారి, పద్మ తదితరులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ం

# ఐటీ భవనాలకు పోటీగా ‘చెత్త కొండలు’

## - కంపుకొడుతున్న హైటెక్ సిటీ



**హైదరాబాద్:** అంతర్జాతీయ ఐటీ దిగ్గజాలకు నిలయంగా ప్రపంచ పటంలో హైదరాబాద్‌కు గుర్తింపు తెచ్చింది హైటెక్ సిటీ. ఇక్కడ ఎత్తైన బిల్డింగ్‌లే ఉంటాయని అందరూ అనుకుంటారు. ఆ మాట నిజమైనప్పటికీ ప్రస్తుతం అదే ప్రాంతంలో ఐటీ భవనాలకు పోటీగా ‘చెత్త కొండలు’ వెలుస్తున్నాయి. ఈ విధంగా కొన్ని ఏళ్ల తరబడి సాగుతుండటంతో గుట్టలుగా పేరుకుపోయాయి. ఇప్పుడివి అధికారులకు సవాలుగా, స్థానికులకు శాపంగా మారాయి.

అక్రమార్కుల ఆగడాలు : ఐటీ సంస్థల మధ్య ఈ స్థాయిలో చెత్త పేరుకుపోవటంతో అటువైపుగా వెళ్లే పర్యాటకులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు, అక్రమార్కులు రాత్రికి రాత్రే వ్యర్థాలను అక్కడ కుమ్మరిస్తున్నారు. మాదాపూర్ ప్రాంతంలో ఖాళీ పరిసరాలు దొరికాయంటే చాలు అక్రమ డంపింగ్?కు పాల్పడుతున్నారు. ఆ ప్రాంతంలో ఎప్పుడూ నిర్మాణాలు జరుగుతుండటం వల్ల నిర్మాణ రంగ వ్యర్థాలతో పాటు ప్లాస్టిక్ వస్తువులు సైతం అధికమొత్తంలో పోగవుతున్నాయి. ఇవి చిన్న కొండలను తలపిస్తున్నాయి.

సమస్యలు ఎదుర్కొంటున్న స్థానికులు : మొదట్లో చిన్న కుప్పలుగా ఉన్న చెత్త రాను రాను గుట్టలుగా తయారైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటివల్ల పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయని వాపోతున్నారు. ఈ విషయంపై గత కొన్నేళ్లుగా జీహెచ్?ఎమ్?సీ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు ఫలితం లేకుండా పోయిందంటున్నారు. “తొలగిస్తాం” అనే హామీలు కాగితాలకే పరిమితమవుతున్నాయి తప్ప, క్షేత్రస్థాయిలో చర్యలు శూన్యమని స్థానికులు వాపోతున్నారు. మొదట్లోనే ఫిర్యాదు చేసినప్పుడు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదు. ఇప్పుడు ఆ చెత్తను తొలగించడం అధికారుల వల్ల కూడా కావడం లేదన్నారు.

“ఐదు సంవత్సరాల క్రితం ఇక్కడ కంపెనీని ప్రారంభించాను. గత 2,3 సంవత్సరాలుగా ఇక్కడ చెత్త సమస్య ఎదురౌతోంది. మా బిల్డింగ్ అడ్రస్ గార్బేజ్ డంప్ చేసే బిల్డింగ్‌గా మారిపోయింది. 5 సంవత్సరాల నుంచి ఈ రోడ్డును సొంత డబ్బులతో మొత్తం నేనే క్లీన్ చేస్తున్నాను. ఎందుకంటే ఇక్కడ నా బిల్డింగ్ ఉంది. ఇక్కడ జరిగే నిర్మాణాల నుంచి పెద్ద పెద్ద రాళ్లను తెచ్చి దీంట్లోనే వేస్తుంటారు. మూడు, నాలుగు సార్లు పోలీస్ కంప్లైంట్ ఇచ్చాను. జీహెచ్ఎంసీకి వెళ్లి కూడా కంప్లైంట్ చేశాను” – రవి, స్థానికుడు

పర్యావరణవేత్తల హెచ్చరికలు : కొన్నేళ్లుగా భారీగా వ్యర్థాలు పేరుకుపోవటంతో ఇప్పుడు వాటిని తరలించటానికి భారీ యంత్రాలు, ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుందని అధికారులు కూడా తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తొలగించాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు. ఒకవేళ తొలగించకపోతే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినే ప్రమాదం ఉందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు.

“ఇక్కడ దగ్గర్లోనే నా ఆఫీస్ ఉంది. ఒకప్పుడు బిల్డింగ్?లు చూసుకుంటూ చాలా బాగుండేది. ఎందుకంటే ఈ ఐటీ కంపెనీస్? మధ్యలో నాకు ఓ కంపెనీ ఉందని. మా ఆఫీస్ పక్కన చిన్న ప్లేస్? ఉండే దాంట్లో చిన్న చిన్నగా చెత్త వేస్తూ ఇప్పుడు పెద్ద కొండను తయారుచేశారు. హైదరాబాద్? ఐటీ అంటే హైటెక్‌సిటీనే గుర్తుకు వస్తుంది. కానీ ఇది ఇలాగే కొనసాగితే అది ఉండదు ఇంకా. ఐటీ హబ్‌గా పేరొందిన హైదరాబాద్?కు బయటి దేశాల నుంచి వస్తుంటారు. వాళ్లంతా ఇవి చూస్తే నవ్వుకుంటారు. దీనిపై ప్రభుత్వం, జీహెచ్?ఎంసీ వెంటనే చర్యలు చేపట్టాలి” – విష్ణు నందన్, స్థానికుడు

# చిట్యాల రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయ శిక్షణకు విశేష స్పందన

**- రసాయనాల వినియోగం తగ్గించి సేంద్రియ సాగు వైపు మళ్లాలని రైతులకు సూచనలు--ఎన్ఎంఎన్ఎఫ్ కిట్ల పంపిణీ**





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి చిట్యాల**
భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని చిట్యాల గ్రామ రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయం (సేంద్రియ సాగు)పై అవగాహన, శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమం కింద నిర్వహించిన ఈ శిక్షణకు రైతులు, కృషి సఖులు, గ్రామ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై విశేష ఆసక్తి కనబరిచారు.రైతు వేదిక ప్రాంగణం సందడిగా మారి,కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి,మండల వ్యవసాయ అధికారి సి.హెచ్. శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి చిర్ర సన్నీ,స్వచ్ఛంద సంస్థ జిల్లా నోడల్ అధికారి మణికుమార్,నవాబుపేట గ్రామ సర్పంచ్ పర్లపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.అలాగే కృషి సఖులు పింగిలి జ్యోతి,మోత్కూరి గీత,నవాబుపేట,చింతకుంట రామయ్యపల్లి గ్రామాల సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు కూడా పాల్గొని రైతులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,ప్రస్తుత వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువులు పురుగుమందుల వినియోగం వల్ల నేల సారవంతత తగ్గిపోవడంతో పాటు పంటల నాణ్యత దెబ్బతింటోందని,రైతుల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయని వివరించారు.ఈ సమస్యలను అధిగమించేందుకు ప్రకృతి వ్యవసాయం ఉత్తమ మార్గమని సూచిస్తూ,రైతులు క్రమంగా రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులను అనుసరించాలని కోరారు.శిక్షణలో భాగంగా జీవామృతం,నీమాస్త్రం,అగ్న్యాస్త్రం వంటి సేంద్రియ ద్రావణాల తయారీ విధానాలను ప్రాక్టికల్‌గా చూపించి వివరించారు.ఈ ద్రావణాలు పంటలను పురుగుల నుండి రక్షించడంతో పాటు నేలలో సూక్ష్మజీవుల పెరుగుదలను పెంచి,నేల సారాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు.దీని ద్వారా పంటల దిగుబడి పెరగడంతో పాటు నాణ్యత కూడా మెరుగుపడుతుందని చెప్పారు.తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందేందుకు ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో ఉపయోగకరమని వివరించారు.కృషి సఖులకు ప్రత్యేకంగా మార్గదర్శకాలు అందిస్తూ,గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంలో వారు కీలక పాత్ర పోషించాలని అధికారులు సూచించారు.రైతులు పరస్పరం తమ అనుభవాలను పంచుకుంటూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని,తద్వారా గ్రామాల్లో సేంద్రియ సాగు విస్తరణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా రైతులకు ఎన్ఎంఎన్ఎఫ్ కిట్లను పంపిణీ చేశారు.ఈ కిట్లలో కరపత్రం,టోపీ,నోట్‌ప్యాడ్,పెన్,గుర్తింపు కార్డు,క్యాలెండర్,జ్యూట్ బ్యాగ్ వంటి సామగ్రి ఉండగా,ఇవి రైతులకు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రాక్టికల్‌గా అమలు చేయడంలో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా రైతుల్లో ప్రకృతి వ్యవసాయం పట్ల చైతన్యం పెంపొందడంతో పాటు,భవిష్యత్తులో సేంద్రియ సాగును మరింత విస్తృతంగా ప్రోత్సహించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు.కార్యక్రమం విజయవంతంగా సాగడంతో పాల్గొన్న రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇలాంటి శిక్షణలు మరింతగా నిర్వహించాలని కోరారు.

# ఆర్టీసీ సిబ్బందికి ఆరోగ్యం పై అవగాహన

**ఆరోగ్యం పట్ల అప్రమత్తతతో ఉండాలి**
**ఆర్టీసీ తార్నాక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్**






**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్08(తెలుగుగళం)న్యూస్:**
ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ అవగాహన కలిగి ఉండాలని తార్నాక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. బుధవారం ప్రజా ప్రభుత్వం ప్రగతి నివేదన కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఉద్యోగులకు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్ కండక్టర్లతో ఆయన మాట్లాడుతూ వ్యాధులు వాటి నివారణ కు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క వ్యక్తి జీవనశైలిలో మార్పులు వ్యాయామం యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ఆయన వివరించారు. మానసిక ఆరోగ్యం రోడ్డు భద్రత ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ సందర్భంగా ఉద్యోగులకు తెలిపారు. మద్యపానం ధూమపానానికి దూరంగా ఉండటం వలన ఆరోగ్యంగా ఉండవచ్చునని ఆయన సందర్భంగా అన్నారు. అత్యవసర పరిస్థితులలో సిపిఆర్ చేసే విధానం ఆయన ఉద్యోగులకు సూచించారు. ఉద్యోగులు ఉద్యోగ సమయంలో ప్రతి ఒక్కరు మాస్కు ధరించి ప్రమాదాల నుండి దూరంగా ఉండవచ్చునని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి ఆరోగ్యం పట్ల




అప్రమత్తంగా ఉండటం వలన తన కుటుంబానికి అదేవిధంగా సంస్థకు మార్గదర్శిగా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్ కండక్టర్లకు మరియు హైర్ బస్ డ్రైవర్లకు బిపి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, హెల్త్ వాలంటీర్ నాగభూషణం, వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, ఏడీసీలు, సూపర్వైజర్లు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్ళాలి

**మహబూబాబాద్ జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ పి.రత్నకుమారి**
**తెలంగాణ గిరిజన గురుకుల డిగ్రీ బాలురు కళాశాలలో ఘనంగా ఫేర్ వెల్ డే వేడుకలు**







**తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా**
ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలంటే సాధించాలనే తపన, సరైన లక్ష్యం, పట్టుదలతో ముందుకు సాగాలని జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ పి.రత్నకుమారి అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ శివారులోని తెలంగాణ గిరిజన గురుకుల డిగ్రీ బాలురు కళాశాలలో ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు రీజినల్ కో ఆర్డినేటర్ పి.రత్నకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు మొదటి,ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఫేర్ వెల్ పార్టీ ఇచ్చిన సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలు పంచుకున్నారు. అనంతరం ఆర్ సిఓ రత్న కుమారి మాట్లాడుతూ ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పరచుకుని,లక్ష్యాల సాధన కోసం ఇష్టపూర్వకంగా పనిచేస్తూ ముందుకు సాగినప్పుడు జీవితాంతం సంతోషకరంగా జీవన ప్రయాణం కొనసాగుతుందని సూచించారు.ప్రస్తుత పోటి ప్రపంచంలో ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు.విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో బాగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.కళాశాలలో ఉండే అన్ని వసతులు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్లకు సూచించారు.విద్యార్థులు పాటలు,డాన్స్ ప్రదర్శనలతో అలరించారు.పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించి మెడల్స్,సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉమా రాణి,వైస్ ప్రిన్సిపాల్ విజయశాంతి,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అలా చేసినందుకు క్షమించు.. స్టేజ్ పై మృణాల్‌కు సారీ చెప్పిన సుమంత్

విభిన్న కంటెంట్ చిత్రాలతో హీరోగా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ సొంతం చేసుకున్నారు అడివి శేష్. మేజర్, హిట్ 2 తర్వాత అతడు నటిస్తోన్న లేటేస్ట్ మూవీ డెకాయిట్. ఇది ఒక ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ సినిమా. ఈ చిత్రం ఏప్రిల్ 10, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాతో షానియల్ డియో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, ఎస్ఎస్ క్రియేషన్స్ , సునీల్ నారంగ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని సమకూర్చారు. తెలుగు, హిందీ భాషలలో ఏకకాలంలో ఈ సినిమాను తెరకెక్కించగా.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ , పాటలకు మంచి స్పందన లభించింది. కొద్ది రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే సోమవారం ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది చిత్రయూనిట్.
ఈ వేడుకకు వెంకటేశ్, సిద్దు జొన్నలగడ్డ, హీరో సుమంత్, రాహుల్ రవీంద్రన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్రమంలోనే హీరో సుమంత్ మాట్లాడుతూ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ కు క్షమాపణలు చెప్పారు. “క్షమించు.. మృణాల్ నీ రామ్ ను నీ దగ్గరి నుంచి తీసుకెళ్లిపోయినందుకు. నిజానికి సీతారామం సినిమాలో ఒక సీన్ ఉంది. కానీ ఎడిటింగ్ లో తప్పని పరిస్థితుల్లో అది తీసేయాల్సి వచ్చింది. దానికి కాంపన్సేషన్ గా నేను మా సిస్టర్ నిర్మాతలుగా నీకు డెకాయిట్ ఇచ్చాం. ఈ సినిమా కూడా నీకు మైల్ స్టోన్ మూవీగా నిలుస్తుంది ” అంటూ చెప్పుకొచ్చారు.బాలీవుడ్ సినీరంగంలో కథానాయికగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ అమ్మడు.. మొదటి చిత్రబాలీవుడ్ సినీరంగంలో కథానాయికగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ అమ్మడు.. మొదటి చిత్రంతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత వరుస హిట్ చిత్రాలతో తనదైన ముద్ర వేసింది. ఇప్పుడు డెకాయిట్ చిత్రంతో మరోసారి అడియన్స్ ముందుకు రాబోతుందిం.తోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత వరుస హిట్ చిత్రాలతో తనదైన ముద్ర వేసింది. ఇప్పుడు డెకాయిట్ చిత్రంతో మరోసారి అడియన్స్ ముందుకు రాబోతుంది.ప్రస్తుతం సుమంత్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.గతంలో దుల్కర్ సల్మాన్, మృణాల్ జంటగా నటించిన సినిమా సీతారామం. ఇందులో సుమంత్ ముఖ్య పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ మూవీతోనే తెలుగులో మృణాల్ కు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక డెకాయిట్ కథ విషయానికి వస్తే.. ఇద్దరు మాజీ ప్రేమికులు కొన్ని దోపిడీల కోసం మళ్లీ కలిశారు, వారి జీవితాలు ఎలా మలుపు తిరిగాయి అనే అంశంపై ఈ సినిమా సాగుతుంది. ప్రేమ, ద్రోహం, ప్రతీకారం వంటి అంశాలతో కూడిన ఇంటెన్స్ లవ్ స్టోరీ ఇది.



## నాకు బ్రేకప్ అయ్యింది.. మా అమ్మకు కూడా అది తెలుసు

### కృతిశెట్టి

ఉప్పెన సినిమా తర్వాత కృతిశెట్టి నటించిన బంగార్రాజు సినిమా మంచి హిట్ గా నిలిచింది. ఆతర్వాత నానితో కలిసి శ్యామ్ సింగరాయ్ సినిమాలో నటించింది. ఈ మూవీ కూడా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో ఈ చిన్నది టాలీవుడ్ లక్కీ బ్యూటీగా మారిపోయింది. ఉప్పెన సినిమా తర్వాత కృతిశెట్టి నటించిన బంగార్రాజు సినిమా మంచి హిట్ గా నిలిచింది. ఆతర్వాత నానితో కలిసి శ్యామ్ సింగరాయ్ సినిమాలో నటించింది. ఈ మూవీ కూడా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో ఈ చిన్నది టాలీవుడ్ లక్కీ బ్యూటీగా మారిపోయింది. కానీ ఆతర్వాత సీన్ రివర్స్ అయ్యింది.. ఈ బ్యూటీ చేసిన సినిమాలన్నీ వరుసగా ఫ్లాప్ అయ్యాయి. వరుసగా యంగ్ హీరోల సరసన సినిమాలు చేసింది. కానీ ఆ సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. దాంతో కృతిశెట్టి సినిమాల స్పీడ్ తగ్గించేసింది. తెలుగులో పెద్దగా ఆఫర్స్ అందుకోలేకపోయింది. కానీ ఆతర్వాత సీన్ రివర్స్ అయ్యింది.. ఈ బ్యూటీ చేసిన సినిమాలన్నీ వరుసగా ఫ్లాప్ అయ్యాయి. వరుసగా యంగ్ హీరోల సరసన సినిమాలు చేసింది. కానీ ఆ సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. దాంతో కృతిశెట్టి సినిమాల స్పీడ్ తగ్గించేసింది. తెలుగులో పెద్దగా ఆఫర్స్ అందుకోలేకపోయింది. ప్రస్తుతం తమిళ్, మలయాళ సినిమాలో నటిస్తుంది ఈ చిన్నది. ఈ క్రమంలోనే ఇప్పుడు ప్రదీప్ రంగనాథ్ తో కలిసి లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా ఉంటే ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా కృతిశెట్టి చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం తమిళ్, మలయాళ సినిమాలో నటిస్తుంది ఈ చిన్నది. ఈ క్రమంలోనే ఇప్పుడు ప్రదీప్ రంగనాథ్ తో కలిసి లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా ఉంటే ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా కృతిశెట్టి చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.



## అభిమానులతో ముచ్చట్లు.. పవన్ కళ్యాణ్ ఫేవరేట్ ఫుడ్ చెప్పిన అన్నా లెజినోవా..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలకు ఉండే క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. ఇటీవలే ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో ప్రేక్షకులను అలరించారు. డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో శ్రీలీల కథానాయికగా నటించింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది. ఇదిలా ఉంటే.. పవన్ సతీమణి అన్నా లెజినోవా ఇటీవలే సోషల్ మీడియాలోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. నెట్టింట చాలా యాక్టివ్ గా ఉంటూ వరుసగా పోస్టులు చేస్తున్నారు. మెగా ఫ్యామిలీకి సంబంధించిన ఫోటోస్ షేర్ చేస్తున్నారు. తక్కువ సమయంలోనే అన్నా లెజినోవా సోషల్ మీడియా ఖాతాకు మంచి ఫాలోయింగ్ వచ్చేసింది.తాజాగా పవన్ భార్య అన్నా లెజినోవా నెట్టింట అభిమానులతో చిట్ చాట్ నిర్వహించింది. ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నలకు తనదైన స్టైల్లో ఆన్సర్ ఇచ్చింది. అంతేకాదు.. పవన్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఈ క్రమంలోనే మీకు వంట చేయడం వచ్చా అని ఓ నెటిజన్ అడగ్గా.. మా అత్తమ్మ నుంచి నేను వంటలు నేర్చుకున్నాను. దోస, ఇడ్లీ, చట్నీ, కర్రీలు, పప్పులు, ఫిష్ పులుసు, గోంగూర, పాలక్ పన్నీర్, ప్రాన్స్ ఇగురు, బిర్యానీ.. ఇంకా చాలా నేర్చుకున్నాను. వెజ్ వంటలు ఎక్కువగా నేర్చుకున్నాను అంటూ చెప్పుకొచ్చిందిఅనంతరం మరో నెటిజన్ స్పందిస్తూ పవన్ కళ్యాణ్ కు ఏ ఫుడ్ ఎక్కువగా ఇష్టం అని అడగ్గా.. మా అత్తమ్మ చేసే మసాలా చికెన్ కర్రీ అంటే చాలా ఇష్టం. నేను అది వండడం ఆమె నుంచి నేర్చుకున్నాను. అలాగే ఆయన వదినమ్మ (సురేఖ) చేసే చేపల పులుసు అంటే చాలా ఇష్టం అని తెలిపింది. అలాగే అభిమానులు అడిగిన మరిన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. ప్రస్తుతం అన్నా లెజినోవా పోస్టులు నెట్టింట వైరలవుతున్నాయి.

## చక్రి మంచితనమే తనను చంపేసింది



ప్రముఖ సంగీత దర్శకుడు చక్రి అకాల మరణంపై దశాబ్దాలుగా ప్రచారంలో ఉన్న పుకార్లను, నిరాధార ఆరోపణలను తోటి సంగీత దర్శకుడు రఘు కుంచె తాజాగా ఖండించారు. చక్రి అద్భుతమైన వ్యక్తిత్వం గలవారని, ఆయన మరణానికి ప్రధాన కారణాలు ఆరోగ్య సమస్యలు, జీవనశైలి అలవాట్లేనని స్పష్టం చేశారు. రఘు కుంచె మాటల్లో, చక్రి కార్యాలయం ఒక “సత్రం” లా ఉండేదని, రోజూ 30 నుంచి 50 మంది వరకు అక్కడ భోజనం చేసేవారని గుర్తు చేసుకున్నారు. ఎవరొచ్చినా సరే, వారి ఆకలి తీర్చకుండా పంపించేవారు కాదని, అటువంటి దాతృత్వం గల వ్యక్తిని తన జీవితంలో చూడలేదని ఆయన పేర్కొన్నారు. చక్రి మరణానంతరం ఆయనపై “అధికంగా మద్యం సేవించి మరణించారు” అనే నిందలు వేశారని, ఇప్పటికీ అవి ప్రచారంలో ఉన్నాయని రఘు కుంచె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఇది పూర్తిగా అవాస్తవమని, చక్రి ఆరోగ్య సమస్యలకు కారణం అతని తీవ్రమైన పని ఒత్తిడి, ఇర్రెగ్యులర్ హ్యాబిట్స్, ఆహార నియంత్రణ లేకపోవడమేనని తేల్చి చెప్పారు.



## ఆ ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను

బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో అలరిస్తున్న అడివి శేష్ పాన్-ఇండియా యాక్షన్-రొమాంటిక్ థ్రిల్లర్ ‘డెకాయిట్’తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంతో షానియల్ డియో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శేష్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించారు. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాటీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. డెకాయిట్ ఏప్రిల్ 10న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.డెకాయిట్ లో చేసిన సరస్వతి క్యారెక్టర్ చాలా డిఫికల్ట్. అయితే మేకర్స్ ఆ క్యారెక్టర్‌ను యాక్టర్‌కు సులభంగా అర్థమయ్యేలా తీర్చిదిద్దారు. ఒక యాక్టర్‌కు ఛాలెంజ్ ఉన్న క్యారెక్టర్ చేయడం ఎప్పుడూ ఆనందాన్ని ఇస్తుంది. సరస్వతి క్యారెక్టర్ చేయడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఈ క్యారెక్టర్‌ను చాలా ఎంజాయ్ చేస్తూ చేశాను. నా కెరీర్‌లో ఇది చాలా డిఫరెంట్ రోల్. ‘డెకాయిట్’లో చేసిన సరస్వతి క్యారెక్టర్ నా కెరీర్‌లో గుర్తుండిపోతుంది. ఇందులో రిస్కీ యాక్షన్ స్టంట్స్ చేశాను. ఆడియన్స్ ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారని హీరోయిన్ మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు డెకాయిట్ సినిమా పైనే ఆశాలుపెట్టుకుంది. ఈ సినిమా ఏప్రిల్ 10న పేక్షకుల ముందుకు రానుంది.ఇప్పటివరకు నేను చేయని కొత్త జానర్ ఇది. తప్పకుండా ఈ క్యారెక్టర్ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాను. ఈ సినిమాలో కొన్ని స్టంట్స్ కూడా చేశాను. చేజింగ్ సన్నివేశాలు, డ్రైవింగ్ సీన్స్ చాలా ఎంజాయ్ ‘డెకాయిట్’లో చేసిన సరస్వతి క్యారెక్టర్ నా కెరీర్‌లో గుర్తుండిపోతుంది. ఇందులో రిస్కీ యాక్షన్ స్టంట్స్ చేశాను. ఆడియన్స్ ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారని హీరోయిన్ మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు డెకాయిట్ సినిమా పైనే ఆశాలుపెట్టుకుంది. ఈ సినిమా ఏప్రిల్ 10న పేక్షకుల ముందుకు రానుంది.చేశాను.అమ్మడి ఐడీ దొరికేసింది మావ..!సీతారామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ చిత్రాలతో తెలుగు ఆడియన్స్ నన్ను ఒక తెలుగు అమ్మాయి లాగా అంగీకరించారు. ‘డెకాయిట్’లో చేసిన సరస్వతి క్యారెక్టర్ నా కెరీర్‌లో గుర్తుండిపోతుంది. ఇందులో రిస్కీ యాక్షన్ స్టంట్స్ చేశాను. ఆడియన్స్ ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారని హీరోయిన్ మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు డెకాయిట్ సినిమా పైనే ఆశాలుపెట్టుకుంది. ఈ సినిమా ఏప్రిల్ 10న పేక్షకుల ముందుకు రానుంది.వారి ప్రేమాభిమానాలు ఎప్పటికీ మర్చిపోలేను. మంచి పాత్రలు చేస్తాననే నమ్మకం వారికి ఉంది. సరస్వతి పాత్ర కూడా అందర్నీ ఆకట్టుకుంటుంది. నాకు ఎప్పుడూ ఎక్స్‌పెరిమెంట్ చేయాలని ఉంటుంది. అలాగే నాకు నేనే సర్ప్రైజ్ అవ్వడం ఇష్టం. అలాంటి అవకాశం ఇచ్చిన సినిమా ఇది. నాకు కొత్త ఎమోషన్స్ ఉన్న సినిమాలు చేయాలనిపిస్తుంది. ఇప్పటివరకు చేయని క్యారెక్టర్లు చేయాలనే తపన ఉంటుంది. డెకాయిట్ కూడా అలాంటి కొత్త జానర్ సినిమా అని చెప్పుకొచ్చింది మృణాల్.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.